నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

గురువారం 30 నవంబర్ 2023

THURSDAY, NOVEMBER 30, 2023

## మెట్రో పరుగులకు ఆరేండ్లు

సిటీబ్యూరో, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ) : మహానగరానికి మణిహారంలా మారిన మెట్రో రైలు సేవలు మొదలై 6 ఏండ్లు పూర్తయ్యాయి. నవంబర్ 29, 2017న ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథులుగా నగరంలో మెట్రో సేవలు ప్రారంభిం చారు. నాగోల్ నుంచి అమీర్‌పేట, అమీర్‌పేట నుంచి మియాపూర్ వరకు మొదటి దశలో ప్రారంభించగా, ఆ తర్వాత దశల వారిగా వివిధ కారిడార్‌లలో మెట్రో రైళ్లను నడిపారు. మొత్తంగా నగరంలో మూడు కారిడార్‌లలో 69 కి.మీ మేర మెట్రో రైళ్లు పరుగులు పెడుతున్నాయి. రోజుకు సుమారు 5 లక్షల మంది వరకు మెట్రోలో ప్రయాణం చేస్తున్నారు. విజయవంతంగా 6 ఏండ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఎల్ అండ్ టీ మెట్రో అధికారులు బుధవారం ప్రత్యేకంగా సంబురాలు నిర్వహించారు.





హైదరాబాద్ మెట్రో రైలు



ఉప్పల్ చౌరస్తాలో ప్రయాణికుల రద్దీ

## ఓటేద్దాం రండి

### నేడే పోలింగ్

ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్

29 నియోజకవర్గాలు..

**1,09,56,477** మంది ఓటర్లు

మహిళలు 54,32,861

పురుషులు 55,22,446, థర్డ్ జెండర్స్ 1170

9752 పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి

పోలింగ్ సజావుగా సాగేలా పటిష్ట బందోబస్తు



— సెంటర్ స్ప్రెడ్‌లో.. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో పోలింగ్ సామగ్రితో సన్నద్ధమవుతున్న సిబ్బంది